
రామ్మూర్తికి ఈ మధ్యే హఠాత్‌గా పిచ్చెక్కింది. దాంతో కనిపించిన వార్నల్లా కరిచేయడం మొదలు పెట్టాడు. జుట్టు పీక్కోవడం — బట్టలు చింపు కోవడం — వెర్రిగా అరవడం గాకుండా ఒకోసారి ఎందుకనో భోరున ఏడుస్తుంటాడు.

అతని చర్యలు ఎవరికీ అర్థంకాలేదు. కన్న కొడుకులు తలలు బద్దలు కొట్టుకొని మరీ ఆలోచించారు.



బయట ప్రపంచంలో ఎంతో గౌరవంగా, ఇంట్లో పులిలా బ్రతికిన రామ్మూర్తికి యిలా హఠాత్‌గా పిచ్చెక్కడంలో గల అంతరార్థం ఏ ఒక్కరికీ అంతు బట్టకుండా పోయింది.

అతని పరిస్థితికి అందరూ జాలిపడ్డారు సానుభూతి చూపించారు. అయినవాళ్ళు అతని కొడుకుల్ని ఓదార్చారు.

కానీ — రామ్మూర్తికి పిచ్చెక్కడానికి ఓ బలవత్తరమైన కారణం వుంది. ఆ కారణం వెనుక ఓ బలమైన కథ కూడా వుంది.

అసలు కారణం ఆర్నెల్ల క్రితమే జరిగితే, ఆ ఆర్నెల్లకి ముందు ముప్ఫయి ఏళ్ళ రామ్మూర్తి దాంపత్య జీవితాన్ని ముందుగా చెప్పుకోవడం తప్పదు.

ఇప్పటికి ముప్ఫయి ఏళ్ళ క్రితం ——

# ఓ అశ్రుకణం

— కొలెప్ప శివశేఖర్

రామ్మూర్తికి కొత్తగా పెళ్ళయింది. భార్య పార్వతి చాలా అందమైంది మరియూ గుణవంతురాలు, అణుకువ గలది.

రామ్మూర్తికి మొదట్నించీ ఎందుకోమరి ఆడజాతి మీద నమ్మకం లేదు. ఓ అందమైన ఆడదాన్ని చూసినప్పుడు మగాడిలో ఎన్ని వికృతపు ఆలోచన్లు చోటు చేసుకుంటాయో... అలాగే ఆడదానిలో అవే ఆలోచన్లు చెలరేగుతాయని అతగాడి నమ్మకం.

అంచేత — రామ్మూర్తి పెళ్ళాన్ని నాలుగు గోడల మధ్యే పరిమితం చేశాడు. గడప దాటినా, గుమ్మంలోంచి తొంగి చూసినా అతడు సహించేవాడు కాడు. ఆమెను తెగ తిట్టేవాడు. ఇంకా కోపం పట్టలేక కొట్టేవాడు.

మరో విషయం ఏమిటంటే రామ్మూర్తికి లేని వ్యసనమంటూ లేదు. తాగుడు మొదలుకొని



*

పోటీలో మూడవ బహుమతి రూ.1,500 పొందిన కథ

*

పరస్త్రీ వ్యామోహం వరకూ అగ్రులు చాస్తూ ఉండేవాడు.

పెళ్ళయిన కొన్ని రోజులకే భర్త మనస్తత్వాన్ని, వ్యసనాల్ని గ్రహించుకో గలిగింది పార్వతి. తన ఖర్మకి భోరున ఏడ్వడం మినహా మరేం చేయలేదని ఆమెకు తెలుసు. అయినా ఎన్నోసార్లు ఆమె ప్రయత్నించింది కూడా — అతడిలో మార్పు తేవాలని.

ఓ రోజు ——

మత్తుగా తాగి ఇంటికి వచ్చాడు రామ్మూర్తి.

"ఇలా తాగి యింటికి రావడం నాకేం నచ్చలేదు" పార్వతి వుండబట్టలేక అనేసింది.

"ఇది నా యిల్లు... తాగి యింటికి వస్తాను లేక యింట్లోనే తాగుతాను... అంతా నా యిష్టం.." అన్నాడు.

"ఇంట్లో నేనంటూ ఒకర్తిని వున్నానని మర్చిపోతున్నారు."

"నిన్ను జీవితాంతం పోషించేవాడ్ని — నాకు ఎదురు చెప్పడానికి ప్రయత్నించకు."

"భార్యగా మీ తప్పొప్పుల్ని ఎత్తి చూపించే బాధ్యత కూడా నాకుంది"

"చూడు పతివ్రతా శిరోమణీ! ఓ మూల కూర్చొనుండు అంతే గానీ నాకు వుపన్యాసాలు చెప్పకు..."

"చెపితే —"

ఆమె చెంప పగిలిపోయింది.

ఆ రాత్రంతా ఆమె వెక్కి వెక్కి ఏడ్చింది.

రామ్మూర్తి వెర్రిగా నవ్వుకొని, గుర్రుపెట్టి నిద్ర పోయాడు.

ఇటువంటి సంఘటనలు — సంభాషణలు వారి దాంపత్య జీవితంలో చాలా చాలా వున్నాయ్.

ఎన్నోసార్లు అనుకుందామె. అతన్నించి దూరంగా పారిపోవాలనీ మరియూ తెగతెంపులు చేసుకోవాలని.

కానీ — చిన్నప్పట్నుంచీ పతివ్రత కథల్ని, పురాణాల్ని వంట బట్టించుకున్న పార్వతి అందుకు తెగించలేక పోయింది.

మొగుడే ప్రత్యక్ష దైవం అని — భర్త తోడిదే లోకం అని పెద్దలు ఘోషించి వున్నారు. కనుక పార్వతి అందుకు సాహసించలేక పోయింది.

పైగా మొగుడు వదిలేసిన ఆడదానికి రక్షణ లేదనీ — చులకనవుతుందని తెలుసుకొని భయపడిన పార్వతి అందుకు ధైర్యం చేయలేక పోయింది.

కనుక — మొగుడు ఎంత వెధవయినా — చవటయినా జీవితాంతం వాడ్ని భరించక తప్పదు భారత స్త్రీ. అంచేత పార్వతి ముప్ఫయి ఏళ్ళుగా రామ్మూర్తిని భరించింది.

ఈ మానసిక వ్యధే ఆమెను కృంగదీసి — మంచంలో పడవేసింది. అయినా రామ్మూర్తి ఆమె గురించి అంతగా పట్టించుకోలేదు.

అప్పటికే వాళ్ళ కొడుకులు యిద్దరూ పెద్దవాళ్ళయి, వుద్యోగాల్లో స్థిరపడిపోయి, పెళ్ళిళ్ళు చేసేసుకొని వేరేగా కాపురాలు చేసుకుంటున్నారు.

రెండో కొడుక్కి పెళ్ళిచేసి నప్పటికే రామ్మూర్తి వుద్యోగంలోంచి రిటైరైపోయాడు.

పార్వతి చివరి క్షణాల్లో భర్తని పిలిచి అంది —— "మీకో నిజం చెప్పాలి"

"చెప్పు!"

"మిమ్మల్ని నేను మోసం చేసాను."

రామ్మూర్తికి అర్థం కాలేదు.

"ఈ పాపాన్ని మూట గట్టుకోవడం నా వల్ల కావడం లేదు"

"విషయాన్ని సూటిగా చెప్పలేవా?"

"చెప్పగలను కానీ — మీరు బాధ పడతారని భయపడుతున్నాను."

"అంత బాధ పడే విషయమా?"

"అందుకే యిన్నేళ్ళూ ఆ నిజాన్ని నాలో దాచుకున్నాను"


రామ్మూర్తికి చిరాకనిపించింది.

"మీరు బాధ పడినా చెప్పక తప్పదు — ఈ చివరి క్షణాల్లోనైనా నిజం చెప్పి నా పాపాన్ని కడిగేసుకుంటాను." అప్పటికే ఆమె శ్వాస పీల్చడానికి చాలా కష్టపడుతోంది.

రామ్మూర్తి ఆతృతగా ముందుకు వంగాడు.

"మనకు ... పుట్టిన... యిద్దరు అబ్బాయిల్లో... ఒకరు... మీ వల్ల... మాత్రం పుట్టలేదు..."

"అంటే...?" దాదాపుగా అరిచాడు రామ్మూర్తి.



### అలంకరణ


రాగిణి బయటకొచ్చింది.

"తల్లో పూలు లేవు నుదుట బొట్టు లేదు. మెడలో మంగళ సూత్రం లేదు. ఏమిటీ దిక్కుమాలిన అలంకరణ?" కోపంగా అన్నాడు కుటుంబరావు.

"నీకు నచ్చిన రీతిలో అలంకరించుకొమ్మని మీరేగా చెప్పింది" అంది రాగిణి.

—జి. వెంకటేశ్వర్లు (కందుకూరు)

## కథల పోటీలో మూడవ బహుమతి పొందిన కాలెపు శివ శేఖర్ స్వపరిచయం.



కాలెపు శివశేఖర్

ఇరవై ఆరేళ్ళ క్రితం విజయవాడలో జన్మించాను. పదిహేనేళ్ళపాటు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో పెరిగాను. కొంతవరకూ విద్యాభ్యాసం అక్కడే సాగింది. అటు పిమ్మట డిగ్రీ పదువులు విజయవాడలో చదవడం జరిగింది. ప్రస్తుతం విజయవాడలోనే స్వంత బిజినెస్. పెళ్లయి రెండేళ్ళు భార్య రాజేశ్వరి. మూడు నెలల కొడుకు రవి చైతన్య. 1976 నుండి కథలు రాస్తున్నాను. ఇప్పటివరకూ వివిధ వార, మాస పత్రికలలో సుమారు వందకథల వరకూ ప్రచురింపబడ్డాయి.

గురుతుల్యులు శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్యగారి కథలంటే విపరీతమైన అభిమానం. చలం బుచ్చిబాబుల తరవాత అంతటి గొప్ప రచయితలు యిక పుట్టరని నమ్మకం.

నా కథకు బహుమతి యిచ్చి ప్రోత్సహించిన ఆంధ్రభూమి సంపాదకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.



### తెలుగులో

స్వరూప, విరూప మాట్లాడు కుంటున్నారు.

"నిన్న మనం చూసిన ఇంగ్లీషు పిక్చర్ బావుంది కదూ?" అంది స్వరూప.

"అవును. అందులో అందరు తెలుగులో మాట్లాడుకుంటే ఇంకా బాగుండేది" అంది విరూప.

—బి.వి.ఎస్. బాబు (తెనాలి)

పార్వతి నించి సమాధానం రాలేదు.

"పార్వతి... పార్వతి..." కసిగా, కోపంగా ఆమెను కుదిపేస్తూ అడిగాడు రామ్మూర్తి.

ఈలోగా డాక్టర్ పరుగున వచ్చాడు. హిస్టీరియా వాడిలా అరుస్తున్న తండ్రిని బలవంతంగా బయటకు లాక్కొచ్చారు కొడుకులు.

ఆమె మరణించినట్లు డాక్టర్ ధ్రువపరిచాడు.

పూర్తి నిజం తెలుసుకోలేక పోయినా రామ్మూర్తి స్తంభించి, నిలబడి పోయాడు.

తల్లి మరణించినందుకు ఆ యిద్దరు కొడుకులూ కరువుదీరా ఏడ్చారు — కోడళ్ళు ఏడ్చారు — బంధువులు కూడా ఏడ్వదగ్గ వాళ్ళు ఏడ్వగా మిగిలిన వాళ్ళు సానుభూతి చూపించారు.

రామ్మూర్తికి ఏడుపు రాలేదు. వెర్రివాడిలా భార్య శవం వేపు చూస్తుండిపోయాడు. అంతకు ముందు అతడు ఎప్పుడూ దేవుడ్ని తలచలేదు కానీ, ఆ క్షణాల్లో మాత్రం కనిపించని ఆ దేవుడ్ని మనస్ఫూర్తిగా ఒకే ఒక కోరిక కోరుకున్నాడు — అదేవిటంటే, ఆమెను ఒక్కసారి బతికించమని!

పాపం! ఆ దేవుడు బిజీలో వుండో లేక ఏ కారణంవల్లో రామ్మూర్తి కోర్కెను తీర్చలేక పోయాడు.

ఏది ఏమైనా పార్వతి మరణించింది. రామ్మూర్తికి ఇక మానసిక సంఘర్షణ ప్రారంభమయింది.

ఇద్దరు కొడుకులు తండ్రి పోషణ భారాన్ని పంచుకున్నారు. ఆరు నెలలు ఒక కొడుకు దగ్గరైతే, మరో ఆరునెలలు రెండో కొడుకు దగ్గర గడపాలి రామ్మూర్తి.

భార్య చనిపోయిన కొన్ని రోజులకే పెద్ద కొడుకు దగ్గరకు వచ్చేశాడు రామ్మూర్తి.

ఆ కొడుకు మొహం చూస్తుంటే రామ్మూర్తిలో అనేక సందేహాలు... మనసు మూలల్లోంచి పుట్టుకొస్తున్న అనుమానాలు..!

వీడు నా కొడుకేనా... వీడు నా రక్తాన్ని పంచుకుపుట్టిన వాడేనా లేక వీడి జన్మకు కారకుడ్ని నేను కాదా—?

నిరంతరం యిదే ఆలోచన్లు అతనిలో మెదిలేవి. అంతలోనే ఏవేవో కొత్తఆలోచన్లు కలిగేవి.

పెళ్ళయిన దగ్గర్నుంచీ పార్వతిని చాలా కట్టు దిట్టంలో పెట్టాడు తను. స్నేహితుల్ని ఎవర్నీ కూడా యింటికి తీసుకు వచ్చేవాడు కాదు. అసలు చాలమంది మిత్రులకు ఈరోజు వరకూ తన భార్య ఎవరో కూడా తెలీదు.

అటువంటి పార్వతికి మరో మగాడితో సంబంధం ఎందుకుంటుంది? — ఎలాఉంటుంది? పోనీ యింటి చుట్టూ వున్న మగాళ్ళలో ఎవరితోనైనా పార్వతి అక్రమ సంబంధం పెట్టుకుందా? — అంత గుండె ధైర్యం గల మగాళ్ళు చుట్టుపక్కల ఎవరూ ఉన్నట్లు లేరే!

రామ్మూర్తి యిలా గంటల తరబడి పిచ్చి పిచ్చిగా ఆలోచించేవాడు.

కొడుకు మొహంలోకి మొహం పెట్టి చూసేవాడు — ఎవరి పోలికలయినా కనబడతాయేమో నని జాగ్రత్తగా పరిశీలించేవాడు.

తండ్రి చేష్టలేవీ ఆ కొడుక్కి అర్థమయ్యేవి కావు.

వేళకి తిండి తినకపోవడం — తనలో తాను గొణుక్కోవడం — అకారణంగా రోడ్లమీద పడి తిరగడం — ఏ అర్ధరాత్రుల్లో యింటికి రావడం... రామ్మూర్తి స్థిమితంగా వుండలేక పోయాడు.

కొడుకు ఏదైనా అడిగితే చిరాకు పడటం — వూరికినే కోపం తెచ్చుకోవడం — అనవసరంగా అరవడం... రామ్మూర్తిలో మనశ్శాంతి కరువై పోయింది.

ఎక్కువ రోజులు పెద్ద కొడుకు దగ్గర ఉండలేక పోయాడు.

వీడు నా కొడుకు కాదు అనే అనుమానం ఎందుకో అతనికి కలిగింది. — కాదు అని ఖచ్చితంగా చెప్పడానికి అతని దగ్గర సాక్ష్యం లేదు.

ఇంకా గడువు తీరకుండానే తన తండ్రి యిలా హఠాత్‌గా యింటికి వచ్చేయడం చిన్న కొడుక్కి ఏ మాత్రం నచ్చలేదు. విషయం ఏమై వుంటుందాని అన్నగారి దగ్గరకి పరుగున వచ్చేడు.


అన్నగారు విషయాన్ని చెప్పలేక పోయాడు. తమ్ముడుగారు చేసేది లేక యింటి మొహం పట్టాడు.

అక్కడ కూడా రామ్మూర్తి ప్రశాంతంగా వుండలేక పోయాడు.

చిన్న కొడుకు కూడా తన కొడుకు కాదేమోననే అనుమానం... పిచ్చి పిచ్చి ఆలోచన్లు.. క్షణం కూడా మెదడుకి విశ్రాంతి వుండేది కాదు.

ఏదో మానసిక వ్యథ — సంఘర్షణ — ఎవరిమీదో కసి — అందరూ తనని మోసం చేశారనే భ్రాంతి — చనిపోయిన పార్వతి పట్ల

సందేహం



విపరీతమయిన కోపం!

తన బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలీదు — తన వ్యధ ఎలా పోతుందో కూడా తెలీదు. మానసిక స్థితి తిక్క తిక్కగా తయారైంది.

అతని జీవితంలో యింతవరకూ బాధ కలిగించిన విషయం అంటూ ఏదీ లేదు — ఇప్పుడీ విషయం తప్ప! కృంగిపోవలసిన సమస్యంటూ ఏదీ ఎదురు పడలేదు — ఇప్పుడీ సమస్య తప్ప!

తండ్రి దేనికో బాధ పడుతున్నాడని చిన్న కొడుకు గ్రహించుకోగలిగినా, కారణం ఎంత ఆలోచించినా అంతు బట్టలేదు.

పోనీ తండ్రినే అడుగుదామని రెండు మూడుసార్లు ఆ కొడుకు ప్రయత్నించాడు కూడా!

కానీ — రామ్మూర్తి సమాధానం చెప్పలేక పోయాడు — చెప్పలేదు కూడా! ఎదుటి వాడికి చెప్పుకోవలసిన విషయం కాదిది.

ఆ యింట్లో కూడా సరిగ్గా వుండలేక పోయాడు రామ్మూర్తి.

బజార్లో ఎవరైనా తెల్సున్న వాళ్ళు కనిపించినా సరిగా పలకరించలేక పోతున్నాడు — మరి కొంత మంది మిత్రుల్ని గుర్తు పట్టలేక పోతున్నాడు.

అతడి ప్రవర్తన ఎవరికీ అర్థం కావడం లేదు.

ఓ అర్ధరాత్రి —

చిన్న కొడుక్కి చెప్పకుండా పెద్ద కొడుకు ఇంటికి వచ్చేశాడు.

అర్ధరాత్రి నిద్రకళ్ళతో తలుపుతీసిన పెద్ద కొడుక్కి తండ్రిని చూడగానే నిద్రమత్తు వదిలిపోయింది. తన తండ్రి ఈ రాత్రి పూట రావడంలో కారణం ఏమిటంటూ ఆ కొడుకు తెగ ఆలోచించాడు — అర్థం కాలేదు.

ఆ వుదయమే తమ్ముడి యింటికి పరుగున వచ్చారు అన్నగారు. తమ్ముడు ఏమీ చెప్పలేకపోయాడు. అన్నగారు ఆలోచించుకుంటూ యింటి మొహం పట్టారు.

మళ్ళీ యిక్కడికి వచ్చిన కొద్దిరోజులకే రామ్మూర్తికి తిక్క రేగింది. ఆఖరికి అతనో నిర్ణయానికి వచ్చేశాడు... తన యిద్దరి కొడుకుల్లో ఎవరు అసలు కొడుకో తెల్సుకోవాలి — ఎలా?

ఎలా... ఎలా... ఎలా అంటూ బుర్ర పగిలేలా ఆలోచించాడు — ఎలాగో అర్థం కాలేదు.

ఏది ఏమైనా ఆ యిద్దరిలో ఒకడు మాత్రమే తన కొడుకు — తనలో చెలరేగుతున్న సంఘర్షణకి తట్టుకోలేకపోయాడు రామ్మూర్తి.

ఆఖరికి యిల్లు వదిలేసి పూర్తిగా రోడ్డు మీద పడ్డాడు. తండ్రిని వెతుక్కుంటూ కొడుకులు కూడా రోడ్ల మీద పడ్డారు.

కొన్ని రోజులు పోయాక రామ్మూర్తిని పట్టుకోగలిగారు. బట్టలన్నీ మాసిపోయి, జుట్టు పీక్కుపోయి, మొహం ఎండిపోయి పిచ్చివాడిలా వున్న రామ్మూర్తిని బలవంతంగా యింటికి తీసుకువచ్చారు కొడుకులు.

మొత్తానికి తండ్రికి పిచ్చి పట్టిందనే నిర్ణయానికి వచ్చేశారు వాళ్ళు. రామ్మూర్తిని పరీక్షించిన డాక్టర్ కూడా అతని రోగం అంతుబట్టక ఇది పిచ్చి అని ఖచ్చితంగా చెప్పేశాడు.

నిజంగా పిచ్చే అనుకొని అతన్ని పిచ్చాసుపత్రికి మోసుకుపోయారు. నిజానికి అప్పటి కింకా రామ్మూర్తికి పూర్తిగా పిచ్చి పట్టలేదు.

పిచ్చాసుపత్రి డాక్టర్ కి మాత్రం రామ్మూర్తిలో పిచ్చి లక్షణాలేమీ కనిపించలేదు — ఇతడేదో మానసిక రోగంతో బాధ పడుతున్నాడని గ్రహించి, అతన్ని ఇంటికి పంపించేశాడు.

మరికొన్ని రోజులు మామూలుగానే వున్నాడు రామ్మూర్తి — కాదు, వుండడానికి ప్రయత్నించాడు. కానీ — పూర్తిగా విఫలమై పోయాడు.

ఓ తెల్లవారుఝామున పెద్దకొడుకును లేపి అన్నాడు రామ్మూర్తి — "నీ కేమైనా నిజం తెలిస్తే చెప్పు, మీ అమ్మ బ్రతికున్న రోజుల్లో నేను లేని సమయంలో మనింటికి ఎవరైనా మగవాళ్ళు వ



**తగ్గించు**

"నువు కాస్త మీ ఆవిడకి చీరలు, నగలూ కొనడం తగ్గించాలోయ్!" అన్నాడు అవతారం.


"అదేం?" అడిగాడు ఆనంద్.

"ఏం లేదు, మా ఆవిడ నా దుంప తెంచుతోంది" చెప్పాడు అవతారం.

—బి.వి.ఎస్.బాబు (తెనాలి)

**విమల్, షిఫాన్, పోలియస్టర్ మరియు రాజ్ కమల్ కాటన్ శారీస్ కొత్త స్టాకు వచ్చినవి.**





## ఏం చూసి?

"ఏం చూసి ఇతన్ని చేసుకున్నావ్?" అడిగింది రాణి.

"ఆయనకు ఆరు భాషలొచ్చు" అంది వాణి.

"వస్తే?"

"ఆ భాషల్లో రచనలు చదివి వినిపిస్తే తెలుగులో రాసేస్తున్నా..." అంది వాణి.

—భాస్కర్ (కర్నూల్)

స్తుండేవారా?"

పెద్ద కొడుకు అయోమయంగా చూశాడు.

"అదే — మీ అమ్మకు ఎవరితోనైనా సంబంధం..."

కొడుకు పులిక్కిపడ్డాడు.

"నీవు నా కొడుకువు కావనే అనుమానంగా వుంది."

ఆ కొడుక్కి వళ్ళు మండిపోయింది. మొహం వాచేట్లు తండ్రిని చివాట్లు పెట్టేడు. రామ్మూర్తి యిక అక్కడ ఒక్క క్షణం కూడా వుండకుండా చిన్న కొడుకు యింటికి వచ్చాడు. చిన్న కొడుకు బద్ధకంగా మంచం మీంచి లేచాడు.

"నువ్వయినా నిజం చెప్పు — మీ అమ్మ బ్రతికున్న రోజుల్లో నేను లేని సమయంలో మనింటికి ఎవరైనా మగవాళ్ళు వచ్చేవాళ్ళా?" అని అడిగాడు రామ్మూర్తి.

"ఆ వచ్చేవాళ్ళు... మా తాతయ్యలు.."

వాళ్ళు కాకుండా..."

"ఎవర్నయినా నీవు రానిస్తేగా, నీ వొక అనుమానపు పుట్టవని తెల్సి, అయినవాళ్ళందరూ మన గుమ్మం ఎక్కడం ఎప్పుడో మానుకున్నారు."

"లేదు మీ అమ్మ నన్ను మోసం చేసింది."

"మా అమ్మకు మోసమనేదే తెలిస్తే, నీ లాంటి రాక్షసుడితో యిన్నేళ్ళు కాపురం చేసి వుండేది కాదు."

"మరేం చేసేది?"

"తెగ తెంపులు చేసుకొనేది."

"అప్పుడు మరొకడితో సంబంధం పెట్టుకొనేది కదూ?"

"తండ్రివి కనుక బ్రతికిపోయావ్! — మరొకడయితే ఈ పాటికి నిలువునా నరికేద్దును. ఆవిడ చనిపోయినా, ఆవిడ మీద నీ అనుమానాలు యింకా చావలేదా... ఛీ.. ఛీ..."

వెంటనే ఆ యింట్లోంచి బయటకు వచ్చేశాడు రామ్మూర్తి. ఆ రోజంతా వూరిమీద పడి తిరిగి సాయంత్రానికి ఓ ఏకాంత ప్రదేశానికి వచ్చి కూర్చుండి పోయాడు.

తీరిగ్గా ఆలోచించడం ప్రారంభించాడు.

వీళ్ళిద్దరిలో ఎవడు తన కొడుకు? ఎన్ని సార్లు ఆలోచించినా అదే ప్రశ్న మళ్ళీ మొదటికి వస్తోంది.

తన పోలికలు వాళ్ళిద్దరిలో ఎవరికి వున్నాయో సరిగా తేల్చుకోలేక పోతున్నాడు. ఇద్దరికీ వున్నట్టే వున్నాయ్ మరియు లేనట్టే వున్నాయ్!

పిచ్చెక్కి పోతోంది రామ్మూర్తికి!

పోనీ — యిద్దరిలో తన లక్షణాలు ఎవరికి వున్నాయ్?

తను వయసులో వుండగా క్లబ్బుల్లో పేకాడేవాడు.

చిత్రం! వాళ్ళిద్దరికీ పేక అలవాటు కాలేదు.

తను బ్రోతల్స్ అంటే పడి చచ్చేవాడు.

విచిత్రం! వాళ్ళిద్దరికీ అటువంటిదేమీ లేనట్టే వుంది.

తను విపరీతంగా తాగి తందనాలాడేవాడు.

ఆశ్చర్యం! వాళ్ళిద్దరికీ తాగుడంటే అసలు పడదు.

ఏమిటిది?

వింతగా వుందే!

తనలో వున్న చెడు లక్షణాలేవీ వాళ్ళిద్దరిలో ఒక్కడికెక్కడా అలవడలేదే?

అంచేత — వాళ్ళిద్దరూ కూడా తన కొడుకులు కారా?

రామ్మూర్తి కచ్చగా జుట్టు పీక్కున్నాడు — నేల మీద పడి దొర్లాడు — భోరున ఏడ్చాడు — బిగ్గరగా నవ్వుకొన్నాడు.

ఈ వృద్ధాప్యంలో హాయిగా కొడుకుల పంచన కాలం వెళ్ళదీసుకోకుండా... ఏమిటీ మానసిక క్షోభ... ఎందుకీ చిత్రహింస... ఎందుకు — ఎందుకు తనకీ శిక్ష!

గుండెల్లో రక్తం కళ్ళలోంచి చిమ్మేవరకు ఏడ్చాడు రామ్మూర్తి.

ఆ మర్నాడు ——

రామ్మూర్తి ఎవరికీ కనిపించలేదు.

కొడుకులు కంగారుగా మళ్ళీ రోడ్ల మీద పడి గాలించారు.

ఎక్కడా తండ్రి కనిపించలేదు.

కొన్ని రోజులు పోయాక పేపర్లో ప్రకటించారు.

అయినా లాభం లేకపోయింది.


దాదాపు రెండేళ్ళ తర్వాత —

పెద్ద కొడుకు ఏదో వూరు వెళితే, ఆ వూళ్ళో కనిపించాడు తండ్రి.

కానీ — ప్రయోజనం లేదు.

అప్పటికే రామ్మూర్తికి పిచ్చెక్కేసింది. జుట్టు గడ్డం విపరీతంగా — అసహ్యంగా పెరిగి, వళ్ళంతా మట్టి కొట్టుకుపోయి, మొలకు మాత్రం ఓ చిన్న

వివరాలు



గుడ్డ వేలాడుతూ అతి నికృష్టంగా కనిపించాడతడు.

అప్పటికీ ఆ కొడుకు తండ్రిని యింటికి తీసుకెళ్ళాలని ప్రయత్నించాడు. పిచ్చి పట్టిన తండ్రిని బుద్ధిగా వెంట తీసుకెళ్ళలేక పోయాడు.

ఆ తర్వాత కాలంలో —

ఆ యిద్దరు కొడుకులు ఆ పిచ్చి తండ్రిని చూసుకోవడానికి అప్పుడప్పుడూ ఆ వూరు వ చ్చిపోతూనే వున్నారు.

అసలు రామ్మూర్తి అలా అవడానికి కారణం — పార్వతి ఆ రోజు అలా చెప్పడమే!

ఆమె అలా ఎందుకు చెప్పవలసి వచ్చింది.

ముప్ఫయి ఏళ్ళుగా రామ్మూర్తి పెట్టే చిత్రహింసల్ని భరించలేక, జీవితంలో విసిగిపోయి, అశాంతితో నరకాన్ని అనుభవించి, మగ్గి, నలిగి— నలిగి... అతని మీద పగ ఎలా తీర్చుకోవాలో ఆమెకు అర్థం కాక — ఆ చివరి క్షణాల్లో ఇ పిలిచి అలా చెప్పి, పగ సాధించాననే తృప్తితో ఆ కన్ను మూసింది.

అంతే గానీ — నిజానికి ఆమెకు ఏ పాపం తెలీదు.

ఆ యిద్దరు కొడుకులు రామ్మూర్తి రక్తాన్ని పంచుకు పుట్టినవారే!

*

# ఆంధ్రభూమిలో కథలు ముందుగానే చదివే అవకాశం!

## పాఠకులకు విజ్ఞప్తి

ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక ప్రారంభం నుంచి పాఠకుల అభిప్రాయా లకు ఇస్తున్న ప్రాముఖ్యత అందరికీ తెలిసిందే.

పాఠకులకు కొత్తగా ఇప్పుడు ఒక ఆకర్షణీయమైన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. కథలు చదవడంలో ఆసక్తి వున్న పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

**ఆంధ్రభూమి కార్యాలయానికి రోజూ ఎన్నో కథలు వస్తూ వుంటాయి. ఈ కథల నన్నింటినీ పరిశీలించి ఎన్నిక చేసే అవకాశాన్ని పాఠకులకే ఇవ్వాలని సంకల్పించా ము. ఈ ఎన్నికలో స్త్రీ,పురుషులు ఎవరయినా పాల్గొనవచ్చు.**

కథలు చదవడానికి మీకు వుండాల్సిన యోగ్యతల్లా ఆసక్తి. అంతే! ఎడిటర్ పర్యవేక్షణ ఎలాగూ వుంటుంది గనక, కథలు సెలెక్ట్ చెయ్యడం కూడా తేలికే!

**హైదరాబాదులోని పాఠకులే కాదు, ఏ ప్రాంతం వారయినా ఈ ఎన్నికలో పాల్గొనవచ్చు. పొరుగూరు నుంచి వచ్చేవారికి దారి ఖర్చులు మేమే భరిస్తూ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాము.**

మీ అభిమాన పత్రిక ఆంధ్రభూమిలో కథలు ఎన్నిక చెయ్యాలనే సరదా మీకుంటే మేము పిలిచినప్పుడు రావలసి వుంటుంది.

మీ అంగీకారాన్ని తెలియచేస్తూ పాస్‌పోర్ట్ సైజు ఫోటో జతచేసి వివరాలు, అడ్రసు రాసి వెంటనే పంపించండి.

కవరుమీద అడ్రసు ఎడిటర్, స్టోరీ డిపార్ట్‌మెంట్,
ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక
36, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్ 500 003 అని వ్రాయండి.